సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వ్ బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

నవంబర్ 26, 2019

**కృష్ణ పట్టణ సహకార బ్యాంక్ నియమిత, షాహపూర్, కర్ణాటక పై - జరిమానా విధింపు.**

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 సెక్షన్ 47ఏ(1)(సి)తోపాటు సెక్షన్ 46(4) (కోఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు) నిబంధనల ప్రకారం, భారతీయ రిజర్వ్ బ్యాంకు తమకు సంక్రమించిన అధికారాలతో కృష్ణ పట్టణ సహకార బ్యాంక్ నియమిత, షాహపూర్, కర్ణాటక పై సెక్షన్ 27(2) బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 క్రింద వివరణ పట్టికలను (రిటర్న్స్) సమర్పించనందులకు ₹ 0.40 లక్షల (నలభై వేల రూపాయలు మాత్రమే) నగదు జరిమానా విధించింది.

2. భారతీయ రిజర్వ్ బ్యాంకు జారీ చేసిన షోకాజ్ నోటీసుకు బ్యాంక్ వారు వైయక్తిక వినతిని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కేసుకు సంబంధించిన నిజానిజాలు మరియు బ్యాంక్ ఇచ్చిన సమాధానం పరిశీలించిన తరువాత, ఈ ఉల్లంఘనలు నిరూపించబడినవై, అవి నగదు జరిమానా విధించదగినవేనని, రిజర్వ్ బ్యాంకు నిర్ధారణకు వచ్చినది.

**(యోగేష్ దయాళ్)**

చీఫ్ జనరల్ మేనేజర్

**పత్రికా ప్రకటన: 2019-2020/1266**